# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 11 మే 2025 పేజీలు 8


## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ప్రజలకు చల్లటి కబురు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని -2 లో




- శనివారం సాయంత్రం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘన
- గత కొన్ని గంటలుగా పలుమార్లు ఒప్పందానికి తూట్లు పొడిచిన పాకిస్థాన్
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తీవ్ర ప్రకటన
- భారత సాయుధ బలగాలు తగిన రీతిలో స్పందిస్తున్నాయని వెల్లడి
- ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని పాక్‌కు భారత్ పిలుపు

# బోర్డర్లో మళ్లీ కాల్పులు

-2లో

### ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్.. తీవ్రంగా స్పందించిన భారత్

## ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ అయ్యుండి ఇదేం పని..
## రూ.70 లక్షల లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కిన అధికారి




హైదరాబాద్ పెన్ పవర్:ఆయన ఒక ఐఆర్ఎస్ అధికారి. అందులోనూ మాజీ ఎమ్మెల్యే కుమారుడు. ఆయన భార్య కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని. ఆయన పని చేసేది ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీసులో. ట్యాక్స్ ఎగవేత దారులను పట్టుకుని వారి నుంచి పన్ను కట్టించాల్సి అధికారే లంచం తీసుకుంటూ పట్టుబడటం ఆదాయపన్ను శాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్ లో ఎక్సెప్షనల్ కమిషనర్‌గా పని చేస్తున్న జీవన్ లాల్.. వైరా మాజీ ఎమ్మెల్యే కుమారుడు. శనివారం (మే 10) లంచం తీసుకుంటూ సీబీఐకి పట్టుబడ్డారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 70 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కారు. జీవన్ లాల్ 2004లో ఐఆర్ఎస్‌కు ఎంపికై ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నాడు. ఒక ప్రైవేటు కంపెనీకి లబ్ది చేకూర్చేవిధంగా వ్యవహరించి లంచం తీసుకుంటూ -2 లో

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి
# సీఎం రేవంత్ దూరం..

- మిస్ వరల్డ్ పోటీలపై భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్
- ఈ నేపథ్యంలో పోటీల ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని సీఎం రేవంత్ నిర్ణయం
- గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో 72వ మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం

-2 లో





# బోర్డర్లో మళ్లీ కాల్పులు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశం, పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒక అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆరోపించారు. రాత్రి 11 గంటలకు కొద్దిసేపటి ముందు ఆయన ఒక సంక్షిప్త మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ చర్యలకు భారత సాయుధ దళాలు తగిన రీతిలో బదులిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

"గత కొన్ని గంటలుగా, ఈ సాయంత్రం మనం కుదుర్చుకున్న అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోంది," అని విక్రమ్ మిస్రీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన అన్నారు. "ఇది ఈరోజు ముందుగా కుదిరిన అవగాహనను పూర్తిగా ఉల్లంఘించడమే," అని ఆయన నొక్కి చెప్పారు. ఇరు దేశాల మధ్య సయోధ్యకు ఈ పరిణామాలు విఘాతం కలిగిస్తాయని ఆయన పరోక్షంగా సూచించారు. భారత సాయుధ దళాలు పాకిస్థాన్ వైపు నుంచి జరుగుతున్న ఈ ఉల్లంఘనలకు "తగిన రీతిలో సమాధానం ఇస్తున్నాయని" మిస్రీ తెలిపారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు భారత్ కట్టుబడి ఉందని, అయితే తమ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేసారు. "ఈ ఉల్లంఘనలను తక్షణమే సరిదిద్దాలని పాకిస్థాన్‌కు పిలుపునిస్తున్నాము," అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. విక్రమ్ మిశ్రీ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, హెచ్చరికలపై పాకిస్థాన్ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఈ తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**బార్డర్‌లో మరోసారి బ్లాకౌట్.. కాల్పుల విరమణ తర్వాత మళ్లీ చీకట్లోనే ప్రజలు**

పాకిస్తాన్ మరో సారి తన వక్ర బుద్ధిని చూపించుకుంది. కాల్పుల విరమణ కోసం ఇండియా కాళ్లు పట్టుకుని.. సీజ్ ఫైర్ అమలులోకి వచ్చిన కొన్ని గంటల్లోనే మరోసారి తన మోసపూరిత వైఖరిని చూపించింది. శనివారం (మే 10) యూఎస్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిన పాక్.. చీకటి పడగానే డ్రోన్లు, పేలుడు పదార్థాలతో విరుచుపడుతోంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలో తొక్కి.. ఇండియాపై మరోసారి డ్రోన్స్, బంబులతో పాక్ తెగబడటంతో సరిహద్దు ప్రాంతాలలో బ్లాకౌట్ అమలు చేసింది ఇండియన్ ఆర్మీ. అంటే పూర్తిగా కరెంటు ను నిలిపివేసి శత్రువులకు స్థావరాల కనపడకుండా చేయడమే బ్లాకౌట్.

పాక్ దాడులు చేస్తుండటంతో సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దు ప్రాంతాలలో బ్లాకౌట్ అమలు చేస్తున్నారు ఆర్మీ అధికారులు. గుజరాత్ కూచ్ జిల్లాలో డ్రోన్స్ దాడి చేస్తుండటంతో కంప్లీట్ బ్లాకౌట్ అమలు చేస్తున్నట్లు గుజరాత్ హెూమ్ మినిస్టర్ హర్ష్ సంఘ్వీ ప్రకటించారు. జమ్మూ కశ్మీర్ లోని కతువా, ఉదంపూర్ ప్రాంతాలలో కంప్లీట్ బ్లాకౌట్ అమలు చేస్తున్నారు. డ్రోన్స్, రెడ్ స్ట్రీక్స్, పేలుడు పదార్థాల చప్పుళ్లతో బ్లాకౌట్ అమలు చేశారు. పాక్ వైఖరిపై సీఎం ఒమర్ అబ్దుల్లా ఆశ్చర్యానికి గురయ్యారు. సీజ్ ఫైర్ తర్వాత కూడా ఏంటి ఈ దారుణం అని ప్రశ్నించారు. శ్రీనగర్ లో పేలుడు పధార్థాలు పడ్డాయని చెప్పారు.

ఇక పంజాబ్ మోగ, పఠాన్ కోట్, ఫిరోజ్ పూర్ ప్రాంతాలలో కూడా బ్లాకౌట్ అమలు చేస్తున్నారు. పాక్ పెల్లెట్స్, డోన్స్ ప్రయోగిస్తుండటంతో బ్లాకౌట్ అమలు చేయడంతో సరిహద్దు ప్రాంతాలు చీకటిమయం అయ్యాయి.

అదేవిధంగా రాజస్థాన్ జైసల్మేర్, బార్మర్ లో కంప్లీట్ బ్లాకౌట్ విధించారు.

**ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ అయ్యుండి ఇదేం పని..**

## రూ.70 లక్షల లంచం తీసుకుంటూ

# సీబీఐకి చిక్కిన అధికారి

- మొదటి పేజి తరువాయి

పట్టుబడ్డాడు. జీవన్ లాల్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న శ్రీకాకుళంకు చెందిన శ్రీరామ్ పలిశెట్టి, విశాఖకు చెందిన నట్టవీర నాగశ్రీరామ్, షాపూర్‌జి పల్లోంజికి చెందిన క్రాంతిలాల్ మెహత, మజార్ హుస్సేన్ లను అరెస్టు చేశారు సీబీఐ అధికారులు. ఐదుగురిని హైదరాబాద్ కోర్టులో హాజరుపర్చారు. జీవన్ లంచాల వ్యవహారంపై హైదరాబాద్, ముంబై, ఖమ్మం, విశాఖ, ఢిల్లీతో పాటు 15 చోట్ల సోదాలు నిర్వహించారు సీబీఐ అధికారులు. వైరా మాజీ ఎమ్మెల్యే కుమారుడు. ఆయన భార్య %జ×ూఖీ%లో పని చేస్తున్నారు.

# తెలంగాణలో మూడు రోజులు వర్షాలు

- మొదటి పేజి తరువాయి

తెలిపింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. అలాగే ఈరోజు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ దూరం..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

# పీఓకేలో భారీ పేలుళ్లు, పాకిస్థాన్‌లోని పలు నగరాల్లోనూ డ్రోన్లు, పేలుళ్లు?

- కాల్పుల విరమణ ఉల్లంఘించిన పాక్‌పై భారత్ ప్రతీకార చర్యలు
- పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే), ఇతర పాక్ నగరాల్లో భారీ పేలుళ్లు
- పెషావర్ విమానాశ్రయం వద్ద డ్రోన్ల కలకలం, కాల్పులు
- భారత సరిహద్దు పట్టణాలైన ఫాజిల్కా, కఛ్, ఆర్ఎస్ పురాలో బ్లాకౌట్

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, సైనిక చర్యలను నిలిపివేయాలన్న అవగాహనను పాకిస్థాన్ ఉల్లంఘించి డ్రోన్లను పంపడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు ప్రతిగా భారత బలగాలు దీటుగా బదులిచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) సహా పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు వార్తలు వెలువడుతున్నాయి.

అంతేకాకుండా, పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో కూడా పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌లోని పెషావర్ విమానాశ్రయం వద్ద కూడా డ్రోన్లు కనిపించాయని, వాటిపై కాల్పులు జరుపుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. విమానాశ్రయ సమీపంలో పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించినట్లు స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నాయి.

**భద్రత కట్టుదిట్టం**

ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో, భారత ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. పంజాబ్‌లోని ఫాజిల్కా, గుజరాత్‌లోని కఛ్, జమ్ముకశ్మీర్‌లోని ఆర్ఎస్ పురాతో పాటు మరికొన్ని సరిహద్దు పట్టణాల్లో బ్లాకౌట్ విధించారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రజలను అప్రమత్తం చేశారు. సరిహద్దుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా బలగాలు నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి. శనివారం సాయంత్రమే కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్ అంగీకారం కుదిరింది. ద్వైపాక్షిక అవగాహనను పాకిస్థాన్ కొన్ని గంటల్లోనే ఉల్లంఘించిందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# పహల్గామ్ కుట్ర ప్లాన్ 2 నెలల ముందే జరిగిందా..? బయటపెట్టిన అమెరికా సంస్థ

**హైదరాబాద్ పెన్ పవర్:**దాదాపు మూడు వారాల కిందట పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసింది. ఉగ్రవాదులు అక్కడి టూరిస్టులను చంపిన తీరు, దేశంలో మతఘర్షణలు రెచ్చగొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు చాలా మంది కుటుంబాల్లో తమ ప్రియమైనవారిని కోల్పోయేలా చేసింది. ఆర్మీ నిపుణులు సైతం గతంలో ఈ తరహా దాడులు జరగలేదని, ఉగ్రవాదులు ఈసారి కొత్త ప్యాట్రన్ ఫాలో అయ్యారని దీనిపై తమ అనుభవాలను పంచుకుంటున్నారు. కానీ ఈ కుట్రకు భీజం దాదాపు రెండు నెలల కిందట ఫిబ్రవరిలోనే పడిందనే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికా చెందిన స్పేస్ టెక్ కంపెనీ Maxar Technologies రెండు నెలల కిందట తమకు పహల్గామ్ ప్రాంతానికి చెందిన హై రిజల్యూషన్ శాటిలైట్ చిత్రాల కోసం భారీగా ఆర్డర్లు వచ్చాయని వెల్లడించింది. ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 22 మధ్య కాలంలో ఏకంగా ఇందుకోసం 12 ఆర్డర్లు వచ్చాయని చెప్పింది. ఉగ్రవాద దాడితో పాకిస్తాన్‌కు సంబంధం





ఉందని నిరూపించే సంకేతాలు ఇక్కడ కనిపిస్తున్నాయి. కుట్ర కోసం పహల్గామ్ ఉపగ్రహ చిత్రాల ఆర్డర్‌లు జూన్ 2024 నుంచే స్టార్ట్ అయ్యాయని పోర్టల్ లోని సమాచారం చెబుతోంది. అమెరికాలోని ఫెడరల్ నేరాలతో సంబంధం ఉన్న పాకిస్తాన్‌కు చెందిన జియో-స్పేషియల్ కంపెనీ అయిన బిజినెస్ సిస్టమ్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (BSI)తో మాక్సర్ భాగస్వామ్యం కుదుర్చుకున్న కొద్ది నెలల తర్వాత ఉగ్రదాడి జరగింది. అంటే పాకిస్థాన్ సంస్థ పహల్గామ్ శాటిలైట్ ఇమేజెస్ ఉగ్రవాదులకు చేరవేసిందని ఇక్కడ అర్థం అవుతోంది. అయితే ఇక్కడ పాకిస్థా నుంచి ఆర్డర్లు వచ్చాయా అనే విషయానికి ఎలాంటి ఆధారాలు లేవు. రక్షణ రంగం నిపుణులు మాత్రం ఇది యాదృచికంగా జరిగింది కాదని, పక్కా ప్లాన్ ప్రకారమే పాకిస్థాన్ సంస్థ డేటాను ఉగ్రవాదులకు చేరవేసిందని వారు అభిప్రాయపడుతున్నారు.

వాస్తవానికి బిజినెస్ సిస్టమ్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వ్యవస్థాపకుడు ఒబయదుల్లా సయ్యద్. అతను అమెరికా నుంచి అక్రమంగా తప్పుడు పత్రాలతో పాకిస్థాన్ అటామిక్ ఎనర్జీ కమిషన్ కోసం హైపర్ఫామింగ్ కంప్యూటర్ పరికరాలు, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ పరిష్కారాలను ఎగుమతి చేసినట్లు అమెరికా గుర్తించింది. 2006 నుంచి 2015 వరకు దాదాపు 10 ఏళ్ల పాటు పాకిస్థాన్ అణు కార్యక్రమాలకు సయ్యద్ సాయం చేసినట్లు అమెరికా అధికారులు గుర్తించారు. అమెరికాలో వ్యాపారం స్థాపించిన సయ్యద్ సరైన పత్రాలు లేకుండా పాకిస్థానుకు సాయం చేశాడని అధికారులు కనుగొన్నారు. ప్రస్తుతం పహల్గామ్ దాడి కోసం సయ్యద్ పరిచయాలను పాకిస్థాన్ ప్రభుత్వ ఏజెన్సీలు ఉపయోగించుకుని ఉగ్రవాదులకు సహాయం చేశాయని తెలుస్తోంది.

# ఈ ఏరియాల్లో నెల రోజుల పాటు డ్రోన్స్ నిషేధం.. ఎగరవేస్తే జైలుకే..




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నడుమ హైదరాబాద్ నగరంలో భద్రత కట్టుదిట్టం చేసింది ప్రభుత్వం. ఇప్పటికే నిఘా సంస్థల హెచ్చరికలతో %దీఎజూ% వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల చుట్టూ భద్రత పెంచారు. అదే విధంగా వివిధ కీలక ప్రాంతాలలో భద్రతను మరింత పెంచారు. వీటికి తోడు నగరంలో కొన్ని ప్రాంతాల్లో డ్రోన్స్ ఎగరవేయడంపై తాత్కాలికంగా నిషేధించారు. భద్రతా కారణాల దృష్ట్యా శంషాబాద్ విమానాశ్రయం పరిసరాల్లో డ్రోన్స్ ఎగరవేయడాన్ని నిషేధించారు. 10-05-25 నుండి 09-06- 25 వరకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చుట్టూ పది కిలోమీటర్ల వరకు ఈ నిషేధం వర్తిస్తుందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. డ్రోన్, రిమోట్ తో ఆపరేట్ చేసే ఎలక్ట్రిక్ పరికరాలు నిషేధిస్తున్నట్లు ఆయన చెప్పారు. పాకిస్తాన్ అంతర్జాతీయ నిబంధనలు ఉల్లంఘించి కయ్యానికి కాలు దువ్వుతున్న తరుణంలో ఇప్పటికే దేశ వ్యాప్తంగా పలు విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. అయితే శంషాబాద్ విమానాశ్రయం మూయకపోయినప్పటికీ.. భద్రతా పరమైన చర్యలు చేపట్టారు పోలీసులు. అందులో భాగంగా నెల రోజులపాటు ఎయిర్పోర్ట్ చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ ఎలక్ట్రిక్ పరికరాలు అనుమతి లేదని కమిషన్ తెలిపారు.

## పాక్ రెండు దేశాల సిద్ధాంతాన్ని ఎప్పుడో వ్యతిరేకించాం..
# మాకు ప్రత్యేక దేశం అవసరం లేదు: ఒవైసీ




**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇండియా-పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చింది. టెర్రరిజాన్ని మాత్రమే అంతం చేద్దాం.. సామాన్య పౌరులు నష్టపోకుండా చర్యలు తీసుకుందాం అని ఇండియా చేసిన హితబోధ పాక్ చెవికి ఎక్కడం లేదు. దీంతో నేల విడిచి సాము చేస్తున్నట్లుగా.. తన శక్తి ఏంటో తను గ్రహించకుండా కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఎఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. పాక్ వైఖరిని తీవ్రంగా ఖండించారు ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ. ఇస్లాం మతాన్ని వాడుకుని ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయాలని పాక్ చూస్తుందని మండిపడ్డారు. ఇండియాలో ఉన్న ముస్లింలకు ప్రత్యేక దేశం అవసరం లేదని.. తాము ఇక్కడే ఉంటామని అన్నారు. భారత్ లో ఉన్న ముస్లింలకు మరో దేశం కావాలనే పాక్ రెండు దేశాల సిద్ధాంతాన్ని తాము ఎప్పుడో వ్యతిరేకించామని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత మహ్మద్ అలీ జిన్నా ప్రతిపాదించిన రెండు దేశాల సిద్ధాంతాన్ని భారత్ లో ఉన్న ముస్లింలు ఎప్పుడో వ్యతిరేకించారు. ఇప్పుడు మళ్లీ పాక్ ఆ పాచిపోయిన మాటనే వాడుకుని ఇండియాలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయాలని ప్రయత్నించడం ఖండిస్తున్నామని చెప్పారు. భారత్ లో 23 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, ఇక్కడ అందరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. తమకు మరో దేశం అవసరం లేదని ఉగ్ఘాటించారు.

**రెండు దేశాల సిద్ధాంతం చెప్పి ఆఫ్ఘనిస్తాన్ పై ఎందుకు దాడులు:**

పాకిస్తాన్ రెండు దేశాల సిద్ధాంతాలు చెప్పి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ బోర్డర్ లో ఎందుకు కాల్పులు జరుపుతుందని ఒవైసీ ప్రశ్నించారు. ముస్లింల కోసం ఆలోచిస్తున్నామని చెప్పే పాక్.. ఇరాన్, ఆఫ్ఘాన్ లో ఉన్నది ముస్లింలే అన్న విషయం ఎందుకు మర్చిపోతోందని అన్నారు. ఇస్లాం ముసుగులో ఉగ్రవాదాన్ని పెంచిపోషించే పాక్.. ఇతర ముస్లిం దేశాలపై ఎందుకు దాడులకు దిగుతుందని ప్రశ్నించారు. ఉగ్రవాదం కోసం, రాజకీయ అవసరాల కోసం ఇస్లాంను వాడుకుని తమను తామే నాశనం చేసే వరకు పాక్ వచ్చిందని మండిపడ్డారు ఒవైసీ. ఇస్లాం ముసుగులో గత 75 ఏళ్లుగా భారత్ పై కుట్రలు పన్నుతూనే ఉందన్నారు. దీని వలన స్వీయ వినాశనం తప్ప ఏమీ సాధించలేదని ఈ సందర్భంగా ఒవైసీ అన్నారు.

# కార్గిల్ యుద్ధం తరహాలో.. బలగాలను తరలిస్తున్న పాక్.. అలర్ట్ అయిన ఇండియన్ ఆర్మీ




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆపరేషన్ సిందూర్ సక్సెక్ కావడం.. పాక్ డ్రోన్స్, మిస్సైల్స్ ను ఎప్పటికప్పుడు నిర్వీర్యం చేస్తుండటం, పాక్ కీలక బేస్ క్యాంపులను ధ్వంసం చేయడం.. ఇవన్నీ చూసి పాకిస్తాన్ కు కంటిమీద కునుకు లేకుండా అయినట్లుంది. పాక్ ఎత్తులను చిత్తు చేయడంతో పాటు ఒక్క పాచిక కూడా పారనీయకుండా ఇండియా విజృంభిస్తుండటంతో.. పాక్ వెర్రిగా ప్రవర్తిస్తోంది. భారత్ తో పెట్టుకుంటే తీవ్ర నష్టం తప్పదని తెలిసి కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. పాక్ ప్రయోగిస్తున్న మిస్సైల్స్, డ్రోన్స్ లను నిర్వీర్యం చేస్తుండటంతో.. ఇక నియంత్రణ రేఖ వైపు బలగాలను పంపుతున్నట్లు భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. భారీ ఎత్తున బలగాలను సరిహద్దు ప్రాంతాల వైపు తరలిస్తున్నట్లు తెలిపింది. 1999- కార్గిల్ వార్ తర్వాత ఇంత పెద్ద ఎత్తున సేనలను మోహరించడం ఇది తొలిసారి అని తెలిపింది.

శనివారం (మే 10) ఇండియాకు చెందిన 26 మిలిటరీ స్థావరాలను పాక్ టార్గెట్ చేసింది. వీటితో పాటు నాలుగు రాష్ట్రాలలోని కీలక స్థలాలను లక్ష్యంగా చేసుకుంది. పాక్ కుట్రలను ముందుగానే గమనించి చిత్తు చేసింది ఇండియా. ఆ తర్వాత ప్రతిదాడిగా పాక్ కు చెందిన 6 ఎయిర్ బేస్ లను కూల్చేసింది.

ఆ తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాక్ భారీ ఎత్తున బలగాలను బార్డర్ వైపు తరలిస్తున్నట్లు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. భారత్ పై భారీ దెబ్బ కొట్టాలనే లక్ష్యంతో పాక్ బలగాలు కదులుతున్నాయని, ముందుగానే గమనించి ఎదుర్కొనేందుకు ఇండియన్ ట్రూప్స్ సిద్ధమయ్యాయని చెప్పారు.

భారత్ పై యుద్ధం ప్రారంభిస్తున్నామని ఇప్పటికే పాక్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ బన్యన్ ఉల్ మర్సూస్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది పాక్. శనివారం ( మే 10 ) నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు ఆ దేశ డైరెక్టర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ. ఈ క్రమంలో పాక్ దాడులను మరింత తీవ్రతరం చేయనున్నట్లు తెలుస్తోంది.

ఇక పాకిస్తాన్‌లోని మూడు ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు మురిద్, షార్‌కోట్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు సమాచారం. ఇప్పటికే భారత ఆర్మీ దాటికి విలవిలలాడుతున్న పాక్.. ప్రపంచవ్యాప్తంగా ఏకాకిగా మారింది. ఈ పరిస్థితిలో ప్రత్యక్ష యుద్ధానికి సిద్దమైన పాక్.. భారత్ దాడిని ఏమేరకు ఎదుర్కొంటుందో చూడాలి.

# భారత్ ఎప్పటికీ శాంతియుతంగా, బాధ్యతగానే ఉంటుంది: అమెరికాకు జైశంకర్ రిప్లై..



**హైదరాబాద్ పెన్ పవర్:**ంభారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ముదురుతున్నాయి.. శనివారం ( మే 10 ) పాక్ ప్రభుత్వం భారత దళాలపై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించిన క్రమంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత మరింత తీవ్రం అయ్యింది. ఈ క్రమంలో ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అగ్రరాజ్యం అమెరికా రంగంలోకి దిగింది. సంయవనం పాటించాలని ఇరుదేశాలకు సూచించింది అమెరికా. ఈమేరకు అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియో భారత్, పాక్ విదేశాంగ మంత్రులతో వేరువేరుగా ఫోన్లో సంభాషించారు. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియోతో ఫోన్ సంభాషణను ఉద్దేశించి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు జైశంకర్. అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియోతో ఫోన్లో మాట్లాడానని.. ఇండియా ఎప్పుడూ బాధ్యతగానే వ్యవహరిస్తుందని అన్నారు జైశంకర్.

భవిష్యత్ వివాదాలను నివారించడంలో అమెరికా మద్దతు ఎప్పుడూ ఉంటుందని.. ఈమేరకు అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియో స్పష్టం చేసినట్లు తెలిపారు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్. ఆయన గతంలో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో మాట్లాడి, సంయమనం, దౌత్యపరమైన ఒప్పందాలకు పిలుపునిచ్చారని అన్నారు.

కాగా.. భారత దళాలపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమని.. ఆపరేషన్ బన్యన్ ఉల్ మర్సూస్ ను ప్రారంభిస్తున్నామని పాక్ ప్రభుత్వం ప్రకటించటంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. భారత్ పై పూర్తిస్థాయి మిలిటరీ ఆపరేషన్ చేపట్టినట్టు ప్రకటించింది పాక్. ఆపరేషన్ బన్యన్ ఉల్ మర్సూస్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది పాక్. శనివారం ( మే 10 ) నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు ఆ దేశ డైరెక్టర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ.

ఈ క్రమంలో పాక్ దాడులను మరింత తీవ్రతరం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక పాకిస్తాన్‌లోని మూడు ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు మురిద్, షార్‌కోట్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు సమాచారం. ఇప్పటికే భారత ఆర్మీ దాటికి విలవిలలాడుతున్న పాక్.. ప్రపంచవ్యాప్తంగా ఏకాకిగా మారింది. ఈ పరిస్థితిలో ప్రత్యక్ష యుద్ధానికి సిద్దమైన పాక్.. భారత్ దాడిని ఏమేరకు ఎదుర్కొంటుందో చూడాలి.

## టీవీల్లో సైరన్ సౌండ్స్ ఆపేయండి..




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని వార్తా ఛానళ్లకు కీలక ఆదేశాలు జారీచేసింది. సైరన్ శబ్దాలను వెంటనే ఉపయోగించకుండా ఉండాలని కేంద్రం అన్ని వార్తా ఛానెల్‌లను ఆదేశించింది. ఇది వాస్తవ హెచ్చరికలను డీసెన్సిటైజ్ చేస్తుందని చెబుతోంది. టీవీ కార్యక్రమాలలో వైమానిక దాడి సైరన్ శబ్దాలను ఉపయోగించడం వెంటనే నిలిపివేయాలని భారత ప్రభుత్వం వార్తా ఛానెళ్లను ఆదేశించింది. నిజమైన వైమానిక దాడి సైరన్లు, అత్యవసర పరిస్థితుల్లో కీలకమైన హెచ్చరికలను కోల్పోకుండా ఉండేందుకే టీవీల్లో అలాంటి సైరన్ శబ్దాలను వినియోగం నిషేధించినట్లు తెలిపింది. టీవీఛానెళ్లు ఎట్టి పరిస్థితుల్లో డిఫెన్స్ ఎయిర్ రైడ్ సైరన్లను వినియోగించవద్దని మీడియా ఛానెళ్లను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ హోమ్ గార్డ్స్ ఆదేశించింది. దీనివల్ల వాస్తవ అత్యవసర హెచ్చరికలను ప్రజలు విస్మరించవచ్చని హెచ్చరించింది.

## భారత్‌కు సంఘీభావంగా.. సేవలు నిలిపివేసిన ట్రావెల్ ఏజెన్సీ 'ఇక్సిగో'




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల క్రమంలో స్వదేశానికి మద్దతుగా ప్రముఖ ట్రావెల్ కంపెనీ ఇక్సిగో తన సేవలను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. టర్కీ, అజర్ బైజాన్, చైనాలకు అన్ని విమాన, హోటల్ బుకింగ్ లను నిలిపివేలయాలని నిర్ణయించింది. మాదేశానికి సంఘీభావంగా టర్కీ, అజర్ బైజాన్, చైనాలకు విమన, హోటల్ బుకింగ్ లను నిలిపివేస్తున్నాం అని ఇక్సిగో తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం Xలో ప్రకటించింది. సవాళ్లతో కూడిన సమయంలో భారత్ లతో నిలబడేందుకు విమాన, హోటల్ బుకింగ్ లను నిలిపివేస్తున్నామని తెలిపింది. ఇటీవల టర్కీ, అజర్ బైజాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖలు భారత్ కు వ్యతిరేకంగా, పాకిస్తాన్ కు మద్దతుగా ప్రకటించాయి. ఈ క్రమంలో ఇక్సిగో నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్, పాక్ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలోని 32 ఎయిర్ పోర్టులను మూసివేస్తున్న ట్లు భారత్ ప్రకటించింది. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలైన ఉత్తర, పశ్చిమ భారత్ లోని అన్ని రకాల పౌర విమానాలు రద్దుచేస్తున్నట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్త (AAI) ప్రకటించింది.

భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పటికే పలు విమానయాన సంస్థలు కూడా ప్రభావిత ప్రాంతాలకు విమానాలను రద్దు చేశాయి. జమ్మూ, శ్రీనగర్,లేహ్, జోధ్పూర్, అమృత్ సర్,చండీగఢ్,భుజ్,జామ్ నగర్, రాజ్ కోట్ లకు అన్ని విమానాలను రద్దు చేసింది. భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల క్రమంలో ఇప్పటికే పలు దేశాలు ఇండియాకు మద్దతు ప్రకటించాయి. అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ వంటి దేశాలు సపోర్టు ప్రకటించాయి. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్.. పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులను సమర్ధించాయి. భారత్ ఇప్పటికే అనేక పాక్ ఉగ్ర స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసింది.

# రష్యాపై ఆంక్షలు.. పాకిస్తానుకు మాత్రం డబ్బులు,..
# బయటపడ్డ పాశ్చాత్య దేశాల కుటిలనీతి..




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగ్రవాదం అనే వనాన్ని దశాబ్ధాలుగా సాగు చేస్తున్న పాక్ తన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కంటే కూడా భారత పతనంపైనే ఎక్కువ ఫోకస్ పెడుతూ వచ్చింది. అందుకే స్వతంత్రం వచ్చినప్పటి నుంచి దాని పరిస్థితి దిగజారుతూనే ఉంది. మరో పక్క నియంతలా మారిన అక్కడి ఆర్మీ తమ వ్యాపారాలు, లాభాల కోసం రాజకీయ అనిశ్చితిని సృష్టిస్తూ వచ్చింది. దీంతో పాక్ నిరంతరం అంతర్జాతీయ ద్రవ్య నిధితో పాటు మిత్ర దేశాల నుంచి రుణాలపై ఆధారపడుతూ వచ్చింది. తాజాగా పాకిస్థాన్ ఆర్థిక సహాయం కోసం చేయిచాచగా ఐఎంఎఫ్ దానికి అత్యవసర సాయం కింద రూ.8వేల కోట్ల రుణాన్ని అందించింది. భారత్ దీనిని వ్యతిరేకిస్తున్నప్పటికీ పాక్ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని, తమకు నమ్మకాన్ని కలిగిస్తోందంటూ ఐఎంఎఫ్ చెప్పటం పెద్ద చర్చకు దారితీస్తోంది. అయితే పాక్ అడుక్కున్న డబ్బులు కనీసం 10 రోజులకు కూడా సరిపోవని అందరికీ తెలిసిందే అంటూ నెట్టింట మీమ్స్ కూడా వైరల్ అవుతున్నాయి.

**రష్యాకు అలా.. పాకిస్తాన్ విషయంలో ఇలా..**

పాశ్చాత్య దేశాలు రెండు నాలుకలతో ఎలా వ్యవహరిస్తాయనే విషయం మరోసారి ఐఎంఎఫ్ పాకిస్తాను అందించిన రుణాలు నిరూపించాయి. ఎందుకంటే రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఈ వెస్టన్ కంట్రీస్ రష్యాపై 10వేలకు పైగా ఆంక్షలు విధించాయి. అలాగే రష్యాకు చెందిన 2లక్షల 40వేల కోట్ల రూపాయల డబ్బును ఫ్రీజ్ చేశారు. ఇక్కడితో ఆగకుండా స్విఫ్ట్ ఖాతాలను నిలిపివేశారు. అనేక దేశాల సంస్థలు రష్యాలో తమ వ్యాపార కార్యక్రమాలను నిలిపివేసేలా చేశారు. ఆ సమయంలో యూరోపియన్ దేశాలు అత్యవసరంగా స్పందించి ఇన్ని చర్యలు చేపట్టాయి. అయితే ప్రస్తుతం అవే దేశాలు ఇండియా-పాక్ విషయంలో మాత్రం భిన్నంగా ప్రవర్తిస్తున్నాయి. రుణాలను అందించే విషయంలో తమకు ఉన్న పవర్స్ ఉపయోగించి ఐఎంఎఫ్ నుంచి పాకిస్తానుకు రూ.8వేల కోట్లు సాయం అందేలా చేశాయి ఈ పాశ్చాత్య దేశాలు. అయితే ఈ కుటిల ద్వంద్వ నీతిపై భారతదేశంలో భారీగా చర్చ కొనసాగుతోంది. ప్రస్తుతం పాకిస్తానుకు డబ్బులు ఇప్పించేందుకు ఫ్రాన్స్, జర్మనీ, యూకే, చైనా, అమెరికా వంటి దేశాలు తమ ఓటింగ్ పవర్ ద్వారా పరోక్షంగా సహాయం చేయటాన్ని సగటు భారతీయుడు తప్పుపడుతున్నాడు.కోటా విధానం కింద ఆర్థిక వ్యవస్థ

ఆధారంగా ఈ ఓటింగ్ రైట్స్ ఇవ్వబడతాయి. వాస్తవానికి భారత్ చైనా, అమెరికా కంటే వెనకన అభివృద్ధి చెందిన దేశంగా ఉండటంతో

కేవలం 2.7 శాతం ఓటింగ్ పవర్ కలిగి ఉంది. కానీ అమెరికా అత్యధికంగా 17 శాతం ఓటింగ్ పవర్ హెూల్డ్ చేస్తోంది. ఒకే పరిస్థితి ఉన్నప్పటికీ రష్యా విషయంలో ఒకలా, పాకిస్థాన్ విషయంలో మరోలా ఈ పాశ్చాత్య దేశాలు వ్యవహరించటం వాటి నిజాయితీని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. పైగా తమదాకా వస్తే ఒక ధోరణి, వేరే దేశాల విషయంలో మరో ధోరణిని ప్రదర్శించటంపై ప్రతి భారతీయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు.

# హైదరాబాద్ సిటీలో టపాసులు కాల్చటంపై నిషేధం :
# పొరపాటున కాల్చినా.. సీరియస్ గా జైల్లో వేస్తారు..!




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ సిటీ పోలీసులు కీలకమైన అలర్ట్ ఇవ్వటమే కాదు.. హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా టపాసులు కాల్చటంపై నిషేధం విధించారు. పెళ్లయినా.. పేరంటం అయినా.. షాపు ఓపెనింగ్ అయినా.. ఇంకే సందర్భం అయినా సరే టపాసులు కాల్చటంపై బ్యాన్ విధించారు. అంతే కాదు.. టపాసుల అమ్మకాలపైనా ఈ నిషేధం ఉంటుంది. టపాసులు అమ్మే వ్యాపారులకు వార్నింగ్స్ ఇచ్చారు. టపాసులు కాల్చొద్దని హైదరాబాద్ సిటీ జనానికి స్పష్టంగా చెప్పారు పోలీసులు. పొరపాటున కూడా టపాసులు కాల్చొద్దని.. ఒక వేళ కాల్చితే జైలుకు పంపిస్తామని గట్టిగా చెప్పారు. హైదరాబాద్ సిటీలో టపాసులు కాల్చటంపై నిషేధం వెనక కారణాలు లేకపోలేదు. ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో శాంతిభద్రతలు, భద్రత విషయంలో ఇప్పటికే మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఇండియా టార్గెట్ గా పాకిస్తాన్ మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తుంది. ఇలాంటి సమయంలో టపాసులు కాల్చినట్లయితే.. ప్రజలు భయాందోళనలకు గురయ్యే అవకాశం, ప్రమాదం ఉంది. ఏది బాంబు.. ఏది టపాసు అనే విషయంలో గందరగోళం నెలకొనే ప్రమాదం ఉంది. అది ప్రత్యర్థులు వదిలిన బాంబుల లేక టపాసుల సౌండా అనే విషయంలో ప్రజలు, అధికారులు గందరగోళానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా అన్ని నగరాల్లోనే కాకుండా.. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మకమైన ప్రాంతాలు ఉన్న నగరాల్లో టపాసుల అమ్మకాలు, కాల్చటంపై నిషేధం విధించింది ప్రభుత్వం.

హైదరాబాద్ సిటీవాసుల్లారా జాగ్రత్త.. బీ కేర్ ఫుల్. పెళ్లిళ్లు..

వేడుకలు, ఫంక్షన్స్ అంటూ టపాసులు కాల్చారా.. మీరు జైలుకు వెళ్లటం ఖాయం. పొరపాటున కాల్చాం.. మాకు తెలియదు అన్నా పోలీసులు వినే పరిస్థితి ఉండదు.. ఎందుకంటే ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. చర్యలు కఠినంగా.. చాలా సీరియస్ గా ఉంటాయి..

## హైదరాబాద్‌లో వ్యాపారస్తులను బెదిరిస్తున్న ముఠా అరెస్టు.. నిందితుల్లో జైలు వార్డెన్, ఏపీ కానిస్టేబుల్




**హైదరాబాద్ పెన్ పవర్:**అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిని అడ్డుకోవాల్సిన పోలీసులే ముఠాగా ఏర్పడి అక్రమాలకు పాల్పడటం పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేసింది. ఒక జైలు వార్డెన్, కానిస్టేబుల్ మరో ఇద్దరు కలిసి ముఠా గా ఏర్పడి దోపిడీ చేస్తుండటం పోలీసుల దృష్టికి వచ్చింది. శనివారం (మే10) మియాపూర్ పోలీసులు వ్యాపారులను బెదిరిస్తున్న గ్యాంగ్ ను అరెస్టు చేశారు. మియాపూర్ పోలీసుల వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు గయినీ శ్రీకాంత్ జైలు వార్డెన్ గా పనిచేస్తున్నాడు. ఏపీ కి చెందిన పోలీస్ కానిస్టేబుల్ చింతకుంట శ్రీకాంత్, క్ ఇమ్రాన్, వాసం శ్రీకాంత్ లతో కలిసి కొన్నాళ్లుగా దోపిడీకి పాల్పడుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వ్యాపారస్తులను బెదిరిస్తూ వసూళ్లకు అలవాటు పడ్డారు. వ్యాపారస్తులు ఇచ్చిన సమాచారం మేరకు మియాపూర్ పోలీసులు నిఘా ఉంచి ఈ ముఠాను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు.

## తిరుపతిలో మాక్ డ్రిల్

**హైదరాబాద్ పెన్ పవర్:**తరుపతిలో ఆక్టోపస్, సివిల్ పోలీసులు, ఏఆర్ పోలీసులు బలగాలు, బాంబ్ డిస్పోస్ టీంలు, డాగ్ స్క్వాడ్ టీంలు నాలుగు టీంలుగా విడిపోయి ఎదైన అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను ఎలా రక్షించాలనే దానిపై తిరుమలలో మాక్ డ్రీల్ నిర్వహించడం జరిగింది.భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధవాతావరణం నెలకొనివున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా చేసేందుకు తిరుమలలో మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. 130 మంది ఆక్టోపస్, పోలీసు, టీటీడీ నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి ప్రజలను ఎలా రక్షించాలనే దాని కార్యక్రమం నిర్వహించారు. భారత్-పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా మాక్ డ్రిల్ నిర్వహించి తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, జిఎమ్ సీ టోల్ గెట్ నుండి ఆర్టీసి బస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు చేశారు.అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. తిరుమలకు వచ్చే వాహనాలు, మఠాలు, అతిథి గృహాలు, శ్రీవారిమెట్లు, స్థానిక నివాస ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డి ఎస్ పి శ్రీ విజయ్ కుమార్, ఆక్టోపస్ డిఎస్పి విశ్వనాథం, టీటీడీవిజిఓ సురేంద్ర, అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఛార్ధామ్ యాత్ర నిలిపివేత..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛార్ధామ్ యాత్ర నిలిపివేసారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. యాత్రికుల క్షేమం దృష్ట్యా ఛార్ ధామ్ యాత్రను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పాక్ దాడులు చేసే అవకాశం ఉండడంతో గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ ఆలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాది చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30న ప్రారంభమైంది. బద్రినాత్, కేదార్నాథ్, గంగోత్రి, యమునోత్రిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. హెలికాప్టర్ సేవలను కుడా నిలిపివేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. యాత్ర ఎప్పటి వరకు రద్దు, తిరిగి ఎప్పుడు ప్రారంభించే విషయాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొంది.

# పాక్‌పై బలూచిస్తాన్ - బెబ్బులి- .. గుక్కతిప్పని దాడి!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకవైపు భారత్ చేస్తున్న దాడులు.. ప్రపంచ దేశాల సహాయనిరాకరణతో తలబొప్పి కడుతున్న పాకిస్థాన్ కు ఇప్పుడు బలూచిస్తాన్ రూపంలో భయంకరమైన దాడులు ఎదురయ్యాయి. పాక్ ఆర్మీ పై 39 చోట్ల మెరుపు దాడులు చేసిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాయాది దేశానికి గుక్కతిప్పుకోనివ్వడం లేదు. దీంతో పాక్ పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్టు అయిందని అంటున్నారు పరిశీలకులు.

### ఏంటీ బలూచిస్తాన్?

బలూచిస్తాన్ అనేది పరిపాలనాపరంగా మూడు దేశాల మధ్య ఉంది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ ల మధ్య విస్తరించి ఉన్న ఈ బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగా పేర్కొంటూ.. కొన్నాళ్లుగా వేర్పాటు వాద ఉద్యమానికి తెరదీసింది. విస్తీర్ణం, జనాభా పరంగా అతిపెద్ద భాగం పాకిస్తాన్‌లో ఉంది. అంతేకాదు.. పాకిస్థాన్ ప్రజల్లో 69 లక్షల మంది ప్రజలు బలూచ్(ఇదొక జాతి)లే కావడం గమనార్హం. అయితే.. గత పాకిస్థాన్ పాలకుడు పర్వేజ్ ముషారఫ్ అనుసరించిన విధానాలు బలూచ్‌లను ఏకం చేసింది. దీంతో తమకంటూ ప్రత్యేక దేశం ఏర్పాటుకు మూడు ప్రాంతాల్లోని బలూచ్‌లు ఉద్యమిస్తున్నారు. వీరిలో లిబరేషన్ ఆర్మీ.. దాడులకు, హెచ్చరికలకు కూడా దిగింది. తమను సర్వ స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్నది వీరి డిమాండ్. దీనికి ఆఫ్ఘన్, ఇరాన్‌లు సమ్మతించినా.. పాకిస్థాన్ మాత్రం సైనిక చర్య ద్వారా బలూచ్‌ను తన అధీనంలో ఉంచుకుంది. అనేక వందల మంది బలూచ్‌లను హత్య చేసిందన్న ఆరోపణలు వున్నాయి. అప్పటి నుంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. తాజాగా భారత్ దాడులు చేస్తున్న నేపథ్యంలో దీనిని తమకు అవకాశంగా మార్చుకుని పాకిస్థాన్‌పై విరుచుకుపడడం ఖాయమని ప్రపంచ స్థాయిలో చర్చ జరుగుతున్న క్రమంలోనే.. అనూహ్యంగా పాక్ మిలటరీపై విరుచుకుపడింది. దీని దాడిలో సుమారు 200 మందికిపైగా పాక్ సైనికులు మృతి చెందారని.. అంతే మొత్తంలో బలూచ్‌కు కూడా నష్టం వాటిల్లిందని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత.. చైనా కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నేపథ్యంలో చైనా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరు దేశాలు సంయమనం పాటించాలంటూ చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దేశాల మధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామన్నారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైతే, సమస్యను పరిష్కరించేందుకు నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు చైనా సిద్ధమేనని పేర్కొన్నారు.కాగా, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ దళాలు.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ప్రధాన ఉగ్రస్థావరాలను లక్ష్యంగా దాడులు చేశారు. ఇందులో భారీగా ఉగ్రవాదులు మరణించారు. దీంతో పాక్.. భారత్ పై డ్రోన్లు, మిస్సైల్స్ తో దాడులకు తెగబడుతోంది. పాక్ దాడులను భారత సైన్యం సమర్ధవంతంగా

# ఇలాంటి మామిడి పండ్లు తింటే.. రోగం వచ్చి చస్తాం : అధికారుల తనిఖీల్లో బయటపడిన ఘోరం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఇండ్లే గోదాములయ్యాయి. లోడ్లకు లోడ్లు మామిడి కాయలు తెప్పించుకోవడం.. ప్రభుత్వ నిషేధిత పదార్థాలతో మాగబెట్టడం.. పండ్లు నిగనిగలాడే రంగు వచ్చాక మంచి ధరకు అమ్ముకోవడం.. ఇది వ్యాపారులు చేస్తున్న మోసం. ప్రజలు, పిల్లలు ఏమైపోయినా పర్లేదు. ఎవరి ఆరోగ్యాలతో వీరికి పట్టదు. సంపాదనే ముఖ్యం. అలాంటి వ్యాపారులను శనివారం (మే 10) అరెస్టు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.

శనివారం మధ్యాహ్నం మామిడిపండ్ల గోదాములలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు తనిఖీలు నిర్వహించారు. అదే క్రమంలో గోదాంలలో కాకుండా ఇండ్లలో పోసి పండ్లు మాగబెడుతున్న వ్యాపారుల ఇళ్లపై కూడా దాడులు నిర్వహించారు. అధికారుల తనిఖీల్లో విస్తు పోయే నిజాలు బయటపడ్డాయి. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కార్బైడ్ ను వినియోగిస్తూ.. కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మాగబెడుతున్నట్లు అధికారులు గుర్తించారు. సలీమ్ నగర్ గోదాంలో రూ.60 వేల విలువైన కాయలను, శాలివాహన నగర్ లో రూ.3లక్షల 50 వేల విలువైన పక్వాని కోసం మాగబెట్టిన కాయలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ కకృతికి పాల్పడిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు, కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలు వస్తాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. అదేవిధంగా పిల్లలో హార్మోనల్ ఇంబాలెన్స్ (హార్మోన్ల అసమతుల్యత) ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. కాల్షియం కార్బైడ్ ను పూర్తిగా నిషేధించినా వాడుతున్నారని.. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఈ 3 నగరాలకు రెడ్ అలర్ట్.. ఇళ్లల్లోకి వెళ్లిపోండి.. బయటకు రావొద్దని హెచ్చరికలు







**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య హై టెన్షన్ నెలకొంది. ఈ క్రమంలోనే పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రాజస్థాన్ రాష్ట్రంలోని మూడు నగరాల్లో రెడ్ అలర్ట్ జారీ చేస్తూ.. ఆయా జిల్లాల కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మూడు నగరాల్లో.. జనం బయట తిరగొద్దని.. ఇళ్లల్లోనే ఉండాలంటూ మైకుల్లో అనౌన్స్ చేశారు. ఇక మార్కెట్లు అన్నీ క్లోజ్ చేశారు. షాపులు మూయించారు. పాకిస్తాన్ ఆ మూడు నగరాలను టార్గెట్ చేసే అవకాశాలు ఉన్నాయనే సమాచారం ఈ చర్యలకు దిగింది అక్కడి ప్రభుత్వం. పూర్తి వివరాల్లోకి వెళితే..భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తలు రోజురోజుకీ ముదురుతున్నాయి. ఒక పక్క భారత దళాల దాటికి విలవిలలాడుతున్నప్పటికీ పాక్ తన వంకర బుద్ధి చూపుతూనే ఉంది. శనివారం ( మే 10 ) భారత దళాలపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమంటూ ఆపరేషన్ బన్‌యన్ ఉల్ మర్సూస్ ప్రారంభించనున్నట్లు ప్రకటించటంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ క్రమంలో భారత్, పాక్ సరిహద్దు రాష్ట్రాల ప్రభుత్వాలు రెడ్ అలర్ట్ ప్రకటించాయి. ఈ క్రమంలో రాజస్థాన్ లోని బార్మర్, శ్రీగంగా నగర్, జోధ్ పూర్ లలో కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది ప్రభుత్వం.అందరూ ఇళ్లకు వెళ్లిపోవాలని.. బయట ఎవరు తిరగద్దని హెచ్చరించింది. మార్కెట్లు, షాపులు, ఆఫీసులు మూసేయాలని కోరింది. ఉదయం నుంచి రాత్రి దాకా ఎవరూ బయటికి రావద్దని.. మార్కెట్లు, షాపులు తెరవద్దని ఆదేశించింది ప్రభుత్వం. పాకిస్తాన్ సరిహద్దులు దాటి డ్రోన్ దాడులు చేసే అవకాశమున్న క్రమంలో ఈ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఆయా ప్రాంతాల్లో శనివారం ( మే 10 ) ఉదయం నుంచి పూర్తి బ్లాకౌట్ ప్రకటించింది.శ్రీ గంగానగర్‌లో పూర్తి లాక్‌డౌన్ అమల్లోకి తెచ్చింది ప్రభుత్వం. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని.. బయట తిరగద్దని హెచ్చరించారు అధికారులు. జోధ్ పూర్, జైసల్మేర్ లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. రెడ్ అలర్ట్ ప్రకటించిన అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. ఇదిలా ఉండగా.. ఢిల్లీ ని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ( మే 10 ) ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఇండియన్ ఆర్మీ ఫతా 2 క్షిపణిని కూల్చేసింది. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం.

# టర్కీ.. తుర్కియేగా ఎందుకు మారింది? దాని వెనక ఉందెవరు?



**హైదరాబాద్ పెన్ పవర్:**టర్కీ అన్నంతనే ప్రత్యేకంగా పరిచయం లేని దేశంగా భారతీయుల్లో చాలామందికి సుపరిచితం. కానీ.. ఆ దేశం తన పేరును తుర్కియేగా మార్చుకుంది. ఎందుకిలా? తాజాగా భారత్ – పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ దేశం పాకిస్తాన్ కు పెద్ద ఎత్తున డ్రోన్లను సరఫరా చేయటం.. వాటిని మన దేశం మీద దాయాది ప్రయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంలో టర్కీ అని సంబోధిస్తూనే.. తుర్కియో అంటూ పేర్కొంటున్న వైనం పలువురిని గందరగోళానికి గురి చేస్తోంది. ఇంతకూ టర్కీ పేరును తుర్కియోగా ఎప్పుడు మార్చుకుంది? దీని వెనుక ఏం జరిగింది? ఈ పేరు మార్పు వెనుకున్న లక్ష్యమేంటి? పేరు మార్పు దిశగా కీలకంగా వ్యవహరించింది ఎవరు? లాంటి ప్రశ్నలు వేసుకుంటే ఆసక్తికర అంశాలు బయటకు వస్తాయి. ఈ విషయాల్లోకి వెళ్లే ముందు ఒక ఆసక్తికర అంశాన్ని ప్రస్తావించి.. విషయంలోకి వెళదాం. ఒక దేశం తన పేరును మార్చుకోవాలన్నప్పుడు ఐక్యరాజ్య సమితి ఆమోదం ఉండాలి. ఒక వ్యక్తి పేరును అధికారికంగా మార్చుకోవాలంటే ఎంత పెద్ద తతంగం ఉంటుందో.. ఒక దేశం పేరు మార్చుకోవాలంటే అంతకు మించిన ఇబ్బందులే ఉంటాయి. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి రివ్యూలో ఆమోదం పొందాలి. అప్పుడు మాత్రమే ఒక దేశ తన పేరును అధికారికంగా మార్చుకోగలు గుతుంది. ఇక్కడ ప్రస్తావించాల్సిన అంశం ఏమంటే.. ‘టర్కీ’ తన పేరును “తుర్కియో”గా మార్చుకునేందుకు ఐక్యరాజ్య సమితో పెద్ద కష్టపడుకుండా.. సింపుల్ గా పూర్తి చేసుకోవటం ఒక విశేషంగా చెప్పాలి. ఇంతకూ టర్కీ తన దేశం పేరును తుర్కియోగా ఎందుకు మార్చుకుంది? అన్న వివరాలకు ముందు.. అసలీ దేశం ఎక్కడ ఉంది? దానికి అసలు ఆ పేరు ఎందుకు వచ్చిందన్న విషయాన్ని సంక్షిప్తంగా తెలుసుకుంటే.. చాలావరకు కన్ఫ్యూజన్ పోతుంది. టర్కీ ప్రత్యేకత ఏమంటే.. ఈ దేశం రెండు ఖండాల మధ్య ఉంటుంది. ఆసియా.. ఐరోపా ఖండాలను కలిసి ఉంటుంది. అంటే.. తూర్పు.. పడమరల కలయికగా చెప్పాలి. టర్కీకి 8 దేశాలతో సరిహద్దులు ఉన్నాయి.

1. ఈశాన్యంలో బల్గేరియా
2. పశ్చిమాన గ్రీస్
3. వాయువ్యంలో జార్జియా
4. తూర్పున ఆర్మీనియా
5. అజర్ బైజాన్
6. ఇరాన్
7. ఆగ్నేయంలో ఇరాక్
8. సిరియా

ఈ దేశంలో మానవ నివాసాలు పాలియో లిథిక్ కాలం నుంచి ఉన్నాయి. మరింత వివరంగా చెప్పాలంటే 40వేల ఏళ్ల క్రితమే ఇక్కడ మనుషులు నివసించటం మొదలైంది. ఆ తర్వాత అంశాల్ని పక్కన పెట్టేస్తే.. ఎప్పుడైతే అలెగ్జాండర్ ఈ ప్రాంతాన్ని జయించిన తర్వాత ఇది రోమన్ సామ్రాజ్యంలో భాగమైంది. 1923లో రిపబ్లిక్ ఆఫ్ టర్కీగా స్థాపించారు. మొదటి అధ్యక్షుడు అటాతుక్. టర్కీ అధికారిక భాష టర్కిష్. భారత గ్రంథాల్లో ఈ దేశాన్ని తురుష్క దేశంగా పేర్కొంటారు. టర్కీ అనే పదానికి ఒక పక్షి అన్న అర్థం ఉంది. ప్రాశ్చాత్య దేశాల్లో టర్కీ (%ఖ=ఖజ్%) అనే పదాన్ని ఫెయిల్యూర్ అయిన వ్యక్తికి వాడుతుంటారు. అదే సమయంలో కొంత కామెడీగా ఈ పదాన్ని వాడుతుంటారు. దీంతో.. టర్కీ పాలకులు తమ దేశాన్ని తక్కువగా చూస్తున్నారన్న భావన ఉంది.

ఇలాంటి భావోద్వేగ అంశాన్ని రగల్చటానికి ముందు వరకు ఎవరూ పట్టించుకోరు. కానీ.. ఒకసారి ఇలాంటి భావాలు ప్రజల్లోకి వెళ్లిన తర్వాత మార్పును కోరుకోవటం ఎక్కడైనా సహజం. టర్కీలోనూ అలానే జరిగింది. టర్కీ దేశ పేరును తుర్కియోగా మార్చటంలో కర్త..కర్మ.. క్రియ మొత్తం ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ గా చెప్పాలి. అతడి పూర్తి పేరు రెజెప్ తయ్యిప్ ఎర్డోగాన్. ఈ పెద్ద మనిషి టర్కీ దేశాన్ని మరింత గౌరవంగా.. మర్యాదపూర్వకంగా పిలిచేందుకు వీలుగా తుర్కియో పేరును తెర మీదకు తీసుకొచ్చారు. ఒక విధంగా దేశం పేరును మార్చాలనే నినాదంతో ప్రజల్లో జాతీయభావాన్ని పెంచే వ్యూహంతో పాటు.. రాజకీయంగా తనకు ఎదురే లేకుండా చేశారని చెప్పాలి. ఈ మాట ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే.. టర్కీ పేరును మార్చాలని ఆ దేశ ప్రజల్లో ఎలాంటి డిమాండ్ లేదు. దీన్ని తెర మీదకు తీసుకొచ్చింది.. తాను అనుకున్నది అనుకున్నట్లుగా పూర్తి చేసి.. తుర్కియోగా పేరు మార్చిన ఘనత ఎర్డోగాన్ కే దక్కుతుంది. 2023లో ఆ దేశంలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందు టర్కీ పేరు మార్చే అంశాన్ని వ్యూహాత్మకంగా తెర మీదకు తీసుకొచ్చిన అధ్యక్షుడు.. తాను అనుకున్నట్లే ప్రజల్లో భావోద్వేగాల్ని క్రియేట్ చేయటమే కాదు.. వందల ఏళ్లుగా ఉన్న పేరును ఇట్టే మార్చేసిన క్రెడిట్ ను సొంతం చేసుకున్నారు. దేశం పేరును మార్చటమే కాదు.. మరోసారి దేశాధ్యక్షుడిగా అయ్యారు. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని చెప్పాలి. తన దేశం పేరును టర్కీ కాకుండా తుర్కియోగా గుర్తించాలని కోరుతూ 2022లో ఎర్డోగానో అమెరికాకు లేఖ రాసి అభ్యర్థించారు. కొద్ది వారాలకే ఈ అంశం ఐక్యరాజ్యసమితి వద్దకు చేరింది. చాలా తక్కువ వ్యవధిలోనే అంటే.. 2022 జూన్ లో టర్కీ పేరును తుర్కియోగా మార్చేస్తూ ఐక్యరాజ్యసమితి తన ఆమోదాన్ని ప్రకటించింది. అలా టర్కీ కాస్తా తుర్కియోగా మారింది. ఇప్పుడు టర్కీ దేశం పేరు మీద ఉన్న కన్ఫ్యూజన్ కాస్తా ఫుల్ క్లారిటీ వచ్చేసిందా?

# సహనానికి, ఓపికకు హద్దు ఉంటుంది

- చాలా సంవత్సరాలు ఓపికగా చూసాం. ఇప్పుడు భరించేది లేదు దేశ ప్రజల భద్రతే ముఖ్యం.
- దేశంలోని ప్రతీ యువతీ యువకుడు త్యాగానికి సిద్ధంగా ఉండాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:**సూరారంలోని మల్లారెడ్డి హెల్త్ సిటీలో దేశ సైనికులకు సంఘీభావంగా నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథి గా హాజరైయారు. హరీష్ రావు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటుచేసిన మల్లారెడ్డి . , ఇక్కడి ఎమ్మెల్యే వివేక్ గౌడ్ ని నేను అభినందిస్తున్నాను. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు సంఘీభావంగా ఈ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం. భారత దేశ సైనికులను చూసి గర్వపడుతున్నాం. సరిహద్దులు అంటే భౌగోళికంగానే కాదు ఈ దేశ ప్రజల భద్రత, దేశ భవిష్యత్తు కూడా. దానిని నిలబెట్టడానికి సైనికులు పోరాడుతున్నారు. పాకిస్తాన్ మన దేశం నుండి విడిపోయినప్పటికీ మన దేశాన్ని ఇబ్బంది పెట్టాలని ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నది. ముంబైలో తాజ్ హొటల్ పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేశారు. వారు పాకిస్తాన్ పంపిన ఉగ్రవాదులు అని ప్రపంచం ముందు ఆ దేశాన్ని దోషిగా నిలబెట్టింది భారతదేశం. అమెరికా లాంటి దేశాలపై కూడా బిన్ లాడెన్ లాంటి ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి దాడులకు తెగబడ్డారని అన్నారు.

సహనానికి, ఓపికకు హద్దు ఉంటుంది. చాలా సంవత్సరాలు ఓపికగా చూసాం. ఇప్పుడు భరించేది లేదు దేశ ప్రజల భద్రతే ముఖ్యం. మతం పేరు అడిగి టూరిస్టులను చంపడం దేశ ప్రజల మనసులను కలచి వేసింది. భారతదేశ మీద జరుగుతున్న దాడికి పరిష్కారం చూపిస్తూ ఉగ్రవాదులపై దాడి చేయడం సరైన చర్య. ఇలాంటి సమయంలో దేశంలోని ప్రతీ యువతీ యువకుడు త్యాగానికి సిద్ధంగా ఉండాలి. యుద్ధానికి అవసరం పడితే అన్ని రకాల వైద్య సేవలు

అందించేందుకు మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ కూడా ముందుకు రావాలి. సైనికుల కోసం రక్తదానానికి మేము సిద్ధంగా ఉన్నాం. బార్డర్లో మనం పోరాటం చేయకపోవచ్చు కానీ సైనికులకు అవసరమైనటువంటి రక్తాన్ని, వైద్యాన్ని అందించే బాధ్యత దేశ ప్రజలపై ఉంది. సైనికుల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ఈ దేశ ప్రజలపై ఉంది. భారత సైనికుల్లారా మీరు బార్డర్లో మా కోసం పోరాటం చేస్తున్నారు మీ వెనుక 140 కోట్ల మంది భారతీయులు ఉన్నారు. మీ ధైర్యమే మాకు శక్తి, మీ నిబద్ధత మాకు గర్వకారణం, మీ పోరాటం మాకు స్ఫూర్తని అన్నారు.

## పాకిస్థాన్ దృశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో... ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో... మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వసలహాదారుడు షబ్బీర్ అలీలతో కలిసి ఒవైసీ పాల్గొన్నారు.

ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు అందజేసిన అనంతరం ఓవైసీ మాట్లాడుతూ... ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుందని విమర్శించారు.

భారతదేశం నుండి విడిపోయిన తరువాత పాకిస్తాన్... ఇక్కడి హిందువులకు, ముస్లిం ల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూసింది. పెహల్గామ్ లో కుటుంబ సభ్యుల ముందు అతికిరతకంగా హతమార్చారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారు. పాకిస్తాన్ ఆర్మీ సివిలియన్స్ టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని... దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుంది. భారతదేశ ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని, సైనికులకు అండగా ఉంటామని ఒవైసీ స్పష్టం చేశారు.

# మామిడి గోదాంలపై టాస్క్ ఫోర్సు దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్ను వినియోగిస్తూ.. కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మగ్గ పెడుతున్న గోదాంలపై సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు,జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు..

మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సలీమ్ నగర్, శాలి వాహన నగర్ లలో గోదాములపై దాడి చేశారు . సలీమ్ నగర్ గోదాంలో సుమారు రూ.60 వేలు.శాలివాహన నగర్ లో రూ.3.50 లక్షల విలువ గల పండ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు . నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు.. తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు.

కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్ను సంబంధించి చిన్న సాషెట్ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3 .4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది. ఈ దాడుల్లో మొత్తం రూ.4.10 లక్షల విలువ చేసే మామిడి పండ్ల ను .ఇద్దరి వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు..ఈ కేసు ను తదుపరి విచారణ నిమిత్తం మలక్ పేట పోలీసులకు అప్పగించారు...

# సిగరెట్ వ్యాపారులను బెదిరించే ముఠా అరెస్టు

**నిందితుల్లో ఒకరు జైలు వార్డెన్, మరోకరు పోలీసు కానిస్టేబుల్**

**హైదరాబాద్ పెన్ పవర్:** సిగరెట్ సప్లై చేసే వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేసారు. జైల్ వార్డెన్ అయిన గయిని శ్రీకాంత్(36), పోలీస్ కానిస్టేబుల్ చిదిరి అమర్నాథ్(41) మరో ఇద్దరితో కలిసి ముఠాగా ఏర్పాటు బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. సిగరెట్లు తరలిస్తున్న వారిని రోడ్డు పై అడ్డగించి, గంజాయి సరఫరా చేస్తున్నారంటూ బెదిరించి డబ్బులు వసూలు చేసారు. వీరంతా గతంలో సైతం ఇటువంటి నేరానికి పాల్పడి జైలుకు వెళ్లినట్లు గుర్తించారు. జైలు నుండి విడుదలై మియాపూర్, సైఫాబాద్, అల్వాల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బెదిరించి డబ్బులు వసూలు చేసారు. మియాపూర్ పోలీసులు ముఠా సభ్యులందరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.

# ప్రగతినగర్ లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** బాచుపల్లి పియస్ పరిదిలోని ప్రగతినగర్ లో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఓ డెకరేషన్ గోదాంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా నిల్వఉంచిన డెకరేషన్ సామాన్లకు మంటలు అంటుకున్నాయి. ఒక్క సారిగా మంటలు ఎగసి పడడం తో ప్రక్క అపార్ట్ మెంట్ వాసులు భయబ్రాంతులకు గురైయారు. వెంటనే తేరుకొని వాటర్ కొట్టడంతో అపార్ట్ మెంట్ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. మంటల వేడి ధాటికి అపార్ట్ మెంట్ గోడలు,పగిలిన కిటికీ అద్దాలు దెబ్బతిన్నాయివ. స్తానికుల సమాచారంతో ఫైర్ ఇంజన్స్ తో మంటలు అదుపుచేసారు.

# తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు

తిరుపతిలో సిజీహెచ్ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కీలక పురోగతి నమోదైంది. తిరుపతి పార్లమెంటు సభ్యులు డా. మద్దిల గురుమూర్తి గత ఏప్రిల్ 4వ తేదీన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఈ లేఖకు స్పందనగా మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో దేశవ్యాప్తంగా కొత్తగా 22 సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు కేంద్రం ఇప్పటికే ఆమోదం తెలిపిందని స్పష్టం చేసింది. వీటిలో తిరుపతిలో స్థాపించనున్న వెల్‌నెస్ సెంటర్ కూడా ఒకటిగా పేర్కొంది. తద్వారా తిరుపతిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మార్గం సుగమమవుతోంది. తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం నిరంతర కృషి చేస్తున్న ఎంపీ డా. గురుమూర్తికి అదనపు కార్యదర్శి రోలి సింగ్ అభినందనలు తెలియజేశారు. ఈ క్రమంలో, సిబ్బంది నియామకాలకు సంబంధించి వ్యక్తిగత మరియు శిక్షణ విభాగం నుంచి అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం



అయినటువంటి ప్రభుత్వ ఖర్చులను పర్యవేక్షించడం, సమర్థవంతమైన విధంగా ఖర్చు జరిగేలా చూసే వ్యయ విభాగానికి (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్) ఆర్థిక అనుమతుల కోసం ప్రతిపాదన పంపబడిందని తెలియజేశారు. అయితే, వ్యయ విభాగం ఈ ప్రతిపాదనపై కొన్ని వివరణలు కోరినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటి సమీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలియజేశారు. తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుక వేగవంతంగా పూర్తి చేయడానికి ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొంది. ఈ ప్రకటన నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ కేవలం విజయవాడ, నెల్లూరు, విశాఖ పట్టణం మరియు గుంటూరు కి మాత్రమే పరిమితమైన సి.జి.హెచ్.ఎస్ వెల్ నెస్ సెంటర్ తిరుపతిలో ఏర్పాటు వలన దాదాపు 15 వేల మంది కేంద్ర ప్రభుత్వ సంస్థాగత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందినవారు ఉన్నారని వారికి సరైన వైద్యం, రిఫరల్ సౌకర్యాలను పొందేందుకు వారికి సులభతరం అవుతుందని తెలిపారు. ఎంప్యానెల్ సౌకర్యాలలో నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఇన్‌పేషెంట్ చికిత్స, ఎంపానెల్డ్ హాస్పిటల్స్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లలో నగదు రహిత చికిత్స అందించబడుతుందని తెలియజేశారు.

# దివా సీజన్ విజేత ప్రియాంక సందూరి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్టాత్మకమైన మిసెస్ ఇండియా దివా సీజన్–6 గ్రాండ్ ఫినాలేలో హైదరాబాద్కు చెందిన బోయిన్పల్లి వాసి ప్రియాంక సందూరి విజేతగా నిలిచారు. రాజస్థాన్లోని ఉదయపూర్ నగరంలో ఇటీవల దివా బ్యూటీ పేజెంట్ నిర్వహించిన ఈ పోటీలో దేశంలోని పలు నగరాల నుండి 3500 పైగా దరఖాస్తులు అందగా, ఇందులో 32 మందిని ఫైనల్స్కు ఎంపిక చేశారు. ఈ తుది పోటీల్లో నడక, నడత, టాలెంట్ రౌండ్, నేషనల్ కాస్ట్యూమ్స్, ప్రశ్నోత్తర రౌండ్స్ , ర్యాంప్ వాక్...అన్నింటిలోనూ ప్రియాంక సందూరి తమ ప్రతిభను కనబరిచారు. విశేషంగా, ఆమె అమ్మవారి వేషధారణలో చేసిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్దులను చేయగా,. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న గృహ హింస, వరకట్న వేధింపులపై నాటక రూపంలో ఆమె ప్రదర్శించారు. లండన్లో స్థిరపడిన ప్రియాంక సందూరి, మిసెస్ ఇండియా దివా 2025 గా విజేతగా నిలిచిన అనంతరం జూబ్లిహిల్స్ లో మీట్ అంట్ గ్రీట్ లో మీడియాతో ముచ్చటించారు. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి ఏకైక మహిళగా టైటిల్ గెలవడం గర్వకారణం గా ఉందని ప్రియాంక సందూరి అన్నారు. మహిళలు తమ బహుముఖ శక్తిని ప్రదర్శించడమే కాకుండా, ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసేందుకు వేదికని అన్నారు.

## ఓయూలో నిరుద్యోగ జేఏసీ ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రామ పాలన ఆఫీసర్ పోస్ట్ లను ప్రభుత్వం జీవో నెంబర్ 129 ప్రకారం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి పరిషత్, నిరుద్యోగ జేఏసీ ఓయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ప్లకార్డులు పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థి పరిషత్, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కొలుకులపల్లి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రామ పాలన ఆఫీసర్ (జిపిఓ) నోటిఫికేషన్ పైన అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. పాత విఆర్ఓ, వీఆర్ఏ లతో జిపిఓ పోస్టులను భర్తీ చేయడం వల్ల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విఆర్ఓ, వీఆర్ఏలలో చాలామంది టెన్త్, ఇంటర్ వారు ఉన్నారు కాబట్టి కనీస డిగ్రీ అర్హత ఉన్న వారిని మాత్రమే తీసుకోవాలని అన్నారు.

# అంబర్ పేటలో కాంగ్రెస్ సంఘీభావ ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ దుశ్చర్యను నిరసిస్తూ హైదరాబాద్ అంబర్పేట లోని పూలే విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించింది. ర్యాలీలో రాజ్యసభ మాజీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. హనుమంతరావు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతో పోరాటం చేస్తున్న భారత సైన్యానికి మరింత ఆత్మస్థైర్యాన్ని అందించాలి. భారత సైన్యాం చేపట్టే ప్రతి చర్యకు భారత ప్రజలు అండగా నిలుస్తారు. భారత ప్రధాని చేపట్టిన సింధూర్ ఆపరేషన్కు యావత్ భారత్ ప్రజలు అండగా నిలుస్తారు. పాకిస్తాన్ కి గుణపాఠం చెప్పాలి. యువతను పెడదోవ పట్టిస్తున్న పాకిస్తాన్ కు బుద్ధి మారే వరకు ఈ ఆపరేషన్ కొనసాగాలని అన్నారు.

## రెండు కార్లు ఢీ..ఒకరు సజీవ దహనం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగర శివారు లోని పెద్దఅంబర్ పేట్ ఔటర్ రింగురోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని టాటా కర్వ్ కారు ఢీకొట్టింది. రెండు వాహనాలు మంటలో పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఒక కారులో ఉన్న వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. మరోకరిని స్థానికులు కాపాడారు. పెద్దఅంబర్ పేట్ నుండి ఘట్కేసార్ వెళుతున్న ఔటర్ రింగురోడ్డు సర్వీస్ రోడ్డులో ప్రమాదం జరిగింది.